విజయనగర సామ్రాజ్యాన్ని శ్రీకృష్ణదేవరాయలు పరిపాలించే రోజులు అవి. వారి ఆస్థానంలో గోపయ్య, వీరయ్య, సోమయ్య, పైడియ్య అనే నలుగురు,, సంస్థాన పండితులకు శిష్యులుగా వుండే వారు. వారు ఒకరివద్ద శిష్యులుగా ఎలా వున్నారో అలానే వీరివద్ద కూడా ఓ నల్గురు శిష్యులు తరిఫీదు అవుతూ వుండేవారు.

ఇలా వుండగా ఆస్థానకవులు వ్రాసిన గ్రంధాలు బోలెడన్ని అమ్ముడు కాకుండా వుండిపోయినాయని ఒకరోజున శ్రీవారికి తెలియ వచ్చింది. మిగిలిపోయిన ప్రతులు ఏమాత్రం వుంటాయని రాయల వారు ప్రశ్నించారు. సుమారు వెయ్యివరకూ వుండిగలవని గ్రంధాలయాధికారి జవాబిచ్చాడు. ఎప్పటికప్పుడు వేడివేడిగా అమ్ముడు పోయే అమూల్య గ్రంధాలు ఇంత విచిత్రంగా మిగిలిపోవడానికి కారణం ఏమైవుంటుందా అని ఆలోచించి - ఆఖరికి ఎలాగైనా వాటిని ప్రజలు కొనేలా చూచి ప్రభుత్వ భాండాగారానికి లోటు రానీయరాదని మహారాజు ఒక చక్కని పథకం తయారుచేశారు.

అదేమంటే - - ఆస్థాన కవులవద్ద శుశ్రూష చేస్తోన్న శిష్యులు నలుగురూ-వారివద్ద శిష్యరికం చేస్తోన్న మరి నలుగురూ కలసి, ఒక నెల రోజుల గడువులో ఒక్కొక్కరూ 125 గ్రంధాలకు తక్కువ కాకుండా అమ్మివేయాలనీ - అందరికంటే ఎక్కువగా ఎవరైతే గ్రంధాల్ని చెలామణీ చేస్తారో వారికి మంచి బహుమానం లభించగలదనీ ప్రకటించారు. అదే ప్రకటనలో గురువులు అమ్మిన గ్రంధాలకు వేరు - శిష్యులు విక్రయించిన గ్రంధాలకు వేరు - అని బహుమతుల వివరాలు స్పష్టీకరించారు.

**శ్రీ అందే గోపాలకృష్ణ**

ఈ పథకం ప్రకారం ఎనిమిది నూటపాతికలు, వెయ్యి గ్రంధాలూ ఖర్చయిపోతాయని అంచనా వేశారు రాయలువారు.

'బహుమతి' అని ఎప్పుడైతే మహారాజు శెలవిచ్చారో అప్పుడే ఆ ఎనమండుగురికీ ఒళ్ళు పులకరించి, మేను జలదరించింది. ఎవరికి వారే గ్రంధాల్ని ఎక్కువగా అమ్మి బహుమానం సంపాయించాలని ఆశపడ్డారు.

వెంటనే ఒక్కొక్కరు 125 గ్రంధాల చొప్పున తీసుకొని ఒక గురువూ, ఒక శిష్యుడూ కల్సి ఒక జంటగా బయలుదేరారు-నాల్గువైపులకీ. దారిలో ఎదురైన ప్రతివారికీ ఆ గ్రంధాలలో వున్న అమూల్య సారాన్ని వర్ణిస్తూ, తప్పక దానిని కొని తీరవలసిందిగా కోరుతూ, ఎవరికి వారే యమయాతనలుపడుతూ, ఆ గ్రంథాల్ని విక్రయిస్తున్నారు. వారు ఎక్కని గుమ్మం లేదు- తిరుగని వీథి లేదు. తిండీ తిప్పలుకూడా మాని మహారాజు ప్రసాదించబోయే బహుమానంకోసం ఆ గురుశిష్యవర్గాలు చాలా ప్రయాసపడి తిరుగుతున్నారు.

ఇలా వుండగా మహీపతి పెట్టిన గడువు పూర్తయింది. మిగిలిపోయిన గ్రంథాలూ, అమ్మిన గ్రంధాల మూల్యమూ రాయల వారి కార్యాలయంలో వప్పగించి ఎవరు ఎన్నెన్ని అమ్మినదీ వివరంగా లెక్కలు వ్రాసి శ్రీవారికి పంపుకున్నారు.

అందరికంటే గోపయ్య, సీనయ్యలు ఎక్కువ గ్రంథాల్ని అమ్ముడు చేశారు. గోపయ్య శిష్యుడైన సీనయ్యకు గ్రంథాల్ని గురించి ప్రచారంచేసి అమ్మే అంతటి తెలివితేటలు శూన్యం కావటంవల్ల, గోపయ్యే అతని వాటా గ్రంధాలు కూడా పుచ్చుకుని మొత్తానికి ఎలాగైతేనేం 300 గ్రంధాలకీ 250 అమ్మివేశాడు. సీనయ్య తను స్వయంగా పట్టుమని పది కూడా అమ్మలేకపోయాడు. మిగతా ముగ్గురి గురువులలో ఏ ఒక్కరూ తమకిచ్చిన 125 గ్రంథాలలో నూటముప్పది అయిదుకంటే ఎక్కువ చెల్లుబడి చేయలేకపోయారు. వారి

శిష్యులు కూడా అంతే! ఇరవై కంటే ఎవ్వరూ ఎక్కువ అమ్మలేకపోయారు. సీనయ్య పదికంటే ఎక్కువ అమ్మలేకపోయినా గోపయ్య తన శిష్యుని నిస్సహాయతకు జాలిపడి 50 గ్రంథాలు అతని వల్ల అమ్ముడుపోయినట్లు తను పంపే లెక్కలో యిమిడ్చి పంపించాడు.

రాయలవారు నలుగురు గురువులూ పంపుకున్న లెక్కల్ని నిండు కొలువులో అతి శ్రద్ధగా పరిశీలించి గోపయ్య, సీనయ్యలకి బహుమతులు పంచే నిర్ణయానికి వచ్చారు. కాని యింతలోనే సభలో కలకలం ప్రారంభమైనది. 'ఏమిటద'ని భూపతి ప్రశ్నించారు. ఎవ్వరూ ధైర్యం చేయకపోగా, ఒక ముసలి గుమాస్తా రాయలవారికి ఎదురుగా వచ్చి చేతులుకట్టుకు నిల్చుని యిలా అన్నాడు:

"మహాప్రభూ! మన కోశాధికారి - బసవయ్యగారు - గోపయ్యగారు తమకు పంపుకున్న లెక్కలు శుద్ధ తప్పు అనీ- గ్రంథాలను విక్రయించటంలో నేర్పు చూపి శక్తికొలదీ పని చేసినది అతని శిష్యుడు సీనయ్యే ననీ చెబుతున్నారు."

శ్రీవారికి ఒక్కసారిగా కోపం ముంచుకొచ్చింది.

"ఇలా తప్పుడు లెక్కలు ఎందుకు వ్రాసి పంపావు? నిజం చెప్పు: లేకపోతే నీ తల తీయిస్తాను" అని గోపయ్యని నిండుసభలో నిలదీసి అడిగారు.

గోపయ్యకి యిదంతా అయోమయంగా కన్పించింది. తను తప్పుడు లెక్కలు వేసి పంపలేదే! అయినా ఇందులో, బసవయ్యకి సంబంధం ఏమిటీ? అతనెందుకిలా తనని యింతమందిలో అవమాన పరుస్తున్నారు?? ఒరుల కలిమిని చూచి ఓర్వలేని పరిస్థితి అతని కీనాడు ఎందుకు కలిగిందీ? తను ఎన్నడూ, ఎవ్వరికీ కీడు తలపెట్టి ఎరుగడే!!! గ్రంథాల్ని విక్రయించటంలో పడ్డ శ్రమంతా వృథాయేనా? తనకి బహుమతి పొందే యోగ్యత లేదా??—ఇలా ఎన్నో ప్రశ్నలు అతని మనస్సులో మెదిలాయి.

"మాట్లాడ వేం?" మహారాజు మళ్ళీ గర్జించాడు.

"చిత్తం - ఏలినవారికి పంపుకున్న లెక్కలు ఖచ్చితమైనవే నని నా ఆత్మసాక్షిగా చెబుతున్నాను. నేను తమనుండి బహుమతి పొందబోతున్నాననే యీర్ష్యతో ఎవరో యీ పుకారు పుట్టించారు. కావలిస్తే యీ విషయంలో ఏమైనా

(55-వ పేజీ చూడండి)

# ★ కందకులేని దురద ★

(37-వ పేజీ తరువాయి)

అన్యాయం జరిగిందేమో నా శిష్యుణ్ని తమరే స్వయంగా ప్రశ్నించవచ్చు—"

శ్రీవారు శిష్యుణ్ని అడిగి చూశారు. గోపయ్యగారు తప్పుడు లెక్కలు పంపలేదనీ తను యాభై గ్రంథాలవరకూ మాత్రమే అమ్మ కలిగాననీ మిగతావి వారే స్వయంగా అమ్మిపెట్టినారనీ సీనయ్య-వొప్పుకున్నాడు.

వెంటనే శ్రీవారికి ఒక చిన్న ఆలోచన నిశిలోని మెరుపులా తట్టింది.

మహారాజు వెంటనే బసవయ్యను పిలిపించి సభికుల ఎదురుగా అతన్ని నిలుచోబెట్టి-"ఇతని విచారణ రేపు జరుగుతుంది. తన పనిలో తాను నిమగ్నుడై వుండక, తనకు ఏమాత్రమూ సంబంధంలేని యితర శాఖలవారి పనులతో చేతులుకలిపి, గురుశిష్యుల మధ్య భేదాభిప్రాయాలను రేకెత్తించి, మహారాజు నిర్ణయానికే అభ్యంతరం కలుగజేసిన యీతని చర్యను రేపటి సభలో ఏవిధంగా ఒక చక్కటి వాక్యంలో చమత్కారంగా చెబుతారో వారికి మూడవ బహుమానం." అని ఆనాటి కొలువు చాలించారు.

దాంతో తిరిగి సభలో కలకలం ప్రారంభమైంది. కొంత సేపటికి ఎక్కడివాళ్ళక్కడికి వెళ్ళిపోయారు.

ఆ రాత్రి పెద్దపెద్ద బుర్రలన్నీ చాలా చాలా ఆలోచనలతో బద్ధలైపోయాయి. మెదడులన్నీ సమాధానంకోసం మహాసముద్రంలో యీతరానివ్యక్తికిమల్లేకొట్టుకున్నాయి. రాజుగారు ప్రసాదించబోయే మూడవ బహుమానం తప్పక పొందాలని ఆస్థానకవులకూ, పండితులకూ, తదితర వుద్యోగులకూ చాలా కుతూహలంగా వుంది.

తెల్లవారింది. తిరిగి శ్రీవారు కొలువు తీర్చారు. వచ్చీ రావడంతోనే-

"నేను చెప్పినవిషయాన్ని ఆలోచించుకు వచ్చారా?" అన్నారు సభికులవేపు చూస్తూ.

"చిత్తం, చిత్తం" అని కొన్ని వందల కంఠాలు ఒక్కసారిగా పలికాయి. ఈచిత్తాలతో మహాలంతా మారుమ్రోగిపోయింది.

రాయలవారు ఒక్కరొక్కరినీ చెప్పమన్నారు.

ఒకరు శ్లోకంలోనూ, ఒకరు పద్యంలోనూ, వేరొకరు గద్యంలోనూ అనేక రకరకాలుగా చెప్పారు. అయితే-ఒక్కటీ మహారాజుకి నచ్చలేదు.

"ఇక ఎవ్వరూ చెప్పేవారు లేరా?" అని తిరిగి ప్రశ్నించారు ప్రభువులు.

రంగయ్య అనే ద్వారపాలకుడు వణుకుతూ ముందుకువచ్చి శ్రీవారికి వంగి నమస్కారంచేసి, "తమ సెలవైతే నేను చెబుతాను" అన్నాడు.

అంతట రాయలవారు నవ్వుతూ "ఊఁ చెప్పు."

"అయ్యా! మన బసవయ్యగారికి, తమరు సెలవిచ్చినట్లుగా, వారికి అవసరంలేని విషయాలలో జోక్యం కలుగజేసుకునే అలవాటు చాలా వుంది. అన్నింటిలోనూ ఆయన అదే తరహాగా వుంటారు. నా చేతిక్రింది పహారా వాళ్ళని ప్రక్కకిపిల్చి నాతో చనువుగా వుండవద్దన్న రోజులు నాకింకా జ్ఞాపకం. ఏలినవారు చెప్పమన్నారు కాబట్టి, నా యీ స్వల్పబుద్ధికి తోచింది ఒక్క ముక్కలో చెబుతాను......నిజంగానే గనుక గోపయ్యగారు సీనయ్యగారిని అన్యాయంచేస్తే ఆ విషయాన్ని సీనయ్యగారే స్వయంగా తమతో మనవిచేయాల్సి వున్నది కానీ, బసవయ్యగారు కాదు. సీనయ్యగారు యీ విషయంలో మౌనంగానే వున్నారు. పైగా ఆయనవారి గురువుగారు వేసిపంపిన లెక్కలు తప్పు కాదని కూడా వొప్పుకుంటున్నారు. అంచేత యీవిషయాన్ని ఏవిధంగా పరిశీలించి చూచినా "కందకు లేని దురద బచ్చలికా!" అన్నట్లున్నది" అన్నాడు.

"భేష్ - భలేగా చెప్పావు" అన్నారు శ్రీవారు చప్పట్లు చరుస్తూ. దాంతో కవులూ, పండితులూ, అంతా చిత్తరపోయారు; తమ శ్లోకాలూ, పద్యాలూ యీ ద్వారపాలకుని ముందు వృథాఅయిపోయాయని.

గురుశిష్యులకూ, ద్వారపాలకునికీ వరుసగా చక్కటి బహుమతులు లభించాయి.

"నాల్గవ బహుమతి మన కోశాధికారికి యివ్వడానికి నిర్ణయించాం" అంటూ సెలవిచ్చారు నవ్వుతూ రాయలవారు.

తిరిగి సభంతా ఒక్కసారి గొల్లుమంది. అంతా ఆశ్చర్యపోయారు.

# కాలక్షేపం

(4-వ పేజీతరువాయి)

వలె ఒక్క మాటమీద అధికారం చలాయించగలడు. ఉక్కు ముక్క వలె అధికారం చెలాయించవలెనంటే అతని రాజ్యంలో ఒక్కటేపార్టీ ఉండాలి. ఉక్కు ముక్కకు చెకుముకిరాయితో సంఘర్షణ అనేది సంభవించకూడదు. అట్టి సంఘర్షణ సంభవిస్తే అగ్ని ప్రజ్వరిల్లి రాజ్యం ఆజ్యం పోసినట్లుగా అంతర్యుద్ధాలతో ఆహుతి అవుతుంది. ప్రభుత్వం అంతా అగ్ని పర్వతం అవుతుంది. హిట్లరు రాజ్యమేలినంత కాలమూ, దేశంలో నాజీ పార్టీ తప్ప మరొక పార్టీ లేదు, గీర్టీ లేదు. ఒకవేళ ఏదైనా మరొక పార్టీ ఉన్నప్పటికీ దానిని కేవలం దృష్టిబొమ్మలాగున ఉండనిచ్చాడు. హిట్లరు అంటే "ఫైరర్" అనగా ఏకైక నాయకుడు. ఆఖరుకు జర్మనీ అంతా అగ్ని జ్వాలలపాలై శల్యాలతో శిధిలాలతో మిగిలింది.

ఆవిధంగా ఈ ఏకైక నాయకుడు దానిని ఉద్ధరించాడు. అందుకనే, ధర్మప్రతిష్ఠాపన జరుగవలెనంటే, "ప్రభుత్వ పక్షం" అనేటటువంటి ఒక్క పక్షమే ఉండకూడదు. ప్రభుత్వాన్నీ, ప్రభుత్వాధికార పీఠాన్నీ ధిక్కరించగల ప్రతికూల పక్షం కూడా ఉండవలెను. స్టాలిన్ అంటే ఉక్కు మనిషి. ఉక్కు మనిషి వెలసిన చోట ఒక్కటే పార్టీ - ఇంకో పార్టీ నోరెత్తడానికి వీలులేదు. రష్యా రాజ్యం అంతా ఎటువంటిదో చూడనక్కరలేదనిన్నీ స్థాలీపులాకన్యాయంగా స్టాలిను ఎట్లాంటివాడో చూస్తే చాలుననిన్నీ కొందరి మతం - అటువంటివారికి వందన శతం - ఎందుకంటారా? స్టాలిన్ మాటమీదనే రష్యా అంతా నడుస్తోంది అన్నట్లయితే, స్టాలిన్ తర్వాత ఎవరిమాటమీద నడుస్తుంది? కాబట్టి స్టాలినువంటి ఉక్కుమనిషియైనా, గాంధీవంటి ఒక్కమనిషిఅయినా, ఒక్క మనిషిమీద ఆధారపడి ఏదీ ఉండకూడదు. ఎందుచేతనంటే, అటువంటి పీఠం స్థిరంగా చిరకాలం ఉండదు.

ఒక మనుష్యమాత్రునిమీద కాకుండా, ఒక ధర్మసూత్రంమీద ఆధారపడినటువంటి వ్యవహారచక్రం సక్రమంగా తిరుగుతూ ఉంటుంది. సత్యం అనేది నిత్యమైనది. "సత్యం" అనే ధర్మసూత్రంతో మహాత్ముడు తన అహింసాపద్ధతికి ముడివేశాడు. గాంధీతత్వం అనేది గాంధీతో ముడిపెట్టబడినది కాదు. "సత్యమేవ జయతే" ఇదే కాంగ్రెసు పార్టీమూల సిద్ధాంతం అన్నాడు. ఈ సూత్రంతో ముడివేయబడిన కాంగ్రెసుగాలిపటమునకు ఏగాలి ఎటు వీచినా భయంలేదు. ఈ సూత్రానికీ ఆ గాలిపటమునకు సంబంధం తెగినప్పుడు కాంగ్రెసుగాలిపటం ఎటు ఎగిరిపోతుందో చెప్పలేము. అధికారగర్వమనేటటువంటి గాలిచేత చలించుచుండేటటువంటి కనుబొమలుగల ప్రభువుల ముఖారవిందములను "గర్వపవన వ్యానర్తిత భ్రూలతల భూపాస్యము"లను గమనిస్తూ ఉండడమేనా మనకు పని? అని ధిక్కరించుటకు తపస్సంపన్నులు పూనుకోనడం దేశానికి శ్రేయస్కరం కాదు. కీర్తిశేషులైన పొట్టి శ్రీరాములుగారు సాగించుటకు సమకట్టిన నిర్మాణకార్యక్రమ వ్యవహారములకు ప్రభుత్వాధికారుల సహాయం ఎంత యాచించినా లభించలేదు. ఆంధ్రరాష్ట్రం అనేదికూడా ఎంత యాచించినా లభింలేదు. "పాహి" అన్నాడు. "నహి" అన్నారు ప్రభుత్వ పీఠాధిపతులు. "ఇకదేహి" అనను అని "దేహం" చాలించాడు. దానితో ఆంధ్ర ప్రజాహృదయం దహించుకుపోయింది. అధికారులకు అహంకారం పోయి ఆత్మజ్ఞానం కలిగేటట్లు చేశారు. "సత్యమేవ జయతే" అని నిరూపించడమే వారి కర్తవ్యం. మహాత్ములు చేసే తపస్సు కేవలం ఆత్మనిగ్రహార్థం కాదు. అది లోకసంగ్రహార్థం.

అటువంటి ఆత్మవిజయమే ఆంధ్ర విజయం. ఆ విషయం నిజం కావడమే సత్యం జయించడం. అదే మన విజయసంవత్సరంతో వచ్చే విజయం. ఆంధ్రులు "భ్రాంతస్వాంతులై యాచకుల్" కార

## కందకులేని దురద

తప్పుచేసినవాడికి బహుమానం ఏమిటూ అని.

సభలోని కలకలం తగ్గిన తర్వాత సభను సమాప్తి చేయబోతున్నామని తెలియచేసి- "నాల్గవ బహుమతి మూడుకొరడా దెబ్బలు" అంటూ రాయలవారు కొలువు చాలించారు.

మోయలేనన్ని కానుకల్ని గురు శిష్యులూ, ద్వారపాలకుడూ తీసుకు పోతూవుంటే - పాపం - బసవయ్య వీపుమీద కొరడాపట్టాలు చిందులు తొక్కాయి. ★

---

పూర్వం ఒక సారా దుకాణంలో వినిపించిన సంభాషణ.

"ఒరేయ్! మరి తాగకురా. అప్పుడే నీమొఖం అదేమిటో మసక మసకగా కనుపించుతోంది!"

* * *

భార్య[భర్తతో.]"ఏమండీ మన బడ్జెటు చూసి మీరెందుకండీ అంత బెంగ పెట్టుకొంటారు. భారత దేశపు బడ్జెటులో ఏటాలోటే వస్తున్నా చింతామణి దేశముఖ్‌గారేమైనా చింతిస్తున్నారా?"

---

నుట నిశ్చయం. ఇది కేవలం మన ఆత్మపంచాంగం కాదు.

ఈ ఆంధ్ర పంచాంగ శ్రవణం ఆంధ్రులకే గాక, భాషారాష్ట్రాభిమానులందరికీ, భారతదేశం అంతటికీ శుభప్రదం.

"శ్రీకల్యాణ గుణావహం
రిపుహరం దుస్స్వప్నదోషాపహం
గంగాస్నాన విశేషపుణ్యఫలదం,
గోదాన తుల్యం నృణాం
ఆయుర్వృద్ధిద ముత్తమం
శుభకరం సంతాన సంపత్ప్రదం
నానాకర్మ సుసాధనం సముచితం
పంచాంగ మాకర్ణ్యతాం.

తా॥ ఈ ఆంధ్రపంచాంగ శ్రవణం చేయవలెను. అది కల్యాణగుణావహమైనది. మన శత్రువులను నిర్మూలించేది. -మనకు గలచెడు స్వప్నదోషమును పోగొట్టుతుంది. గంగాస్నానం చేసినంత పుణ్యం లభిస్తుంది. గోదానం చేసినంత పుణ్యం కూడా మానవులకు లభిస్తుంది. ఆయుర్వృద్ధి చేస్తుంది. అనేకవిధాల మంచిది. చాలాశుభకరమైనది. ఆంధ్రుల రాజ్యాంగ భవిష్యత్తు చూపించేదే ఆంధ్రుల విజయపంచాంగం. ★

---

రాజూ - పేదా

వెల : 2-0-0

ఆంధ్రగ్రంథమాల, మద్రాసు-1

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madra